# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 18-12-2020**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-12-18 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2020-12-19 | 2020-12-20 | 2020-12-21 | 2020-12-22 | 2020-12-23 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 2.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.2 | 30.3 | 30.9 | 30.6 | 30.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.4 | 20.8 | 18.8 | 18.0 | 16.9 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 94 | 95 | 92 | 92 | 93 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 62 | 64 | 60 | 53 | 51 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.9 | 7.1 | 6.1 | 2.5 | 2.8 |
| గాలి దిశ (డిగ్రీ) | 80 | 78 | 93 | 80 | 68 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 4 | 1 | 0 | 2 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం ఉండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు మాత్రమే కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30-31 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో ఆకు ముడుత ఆశించవచ్చు. నివార ణగా క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./ లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం రబీ వేరుశనగ విత్తుతున్న రైతులు ధరణి, నారాయణ, కె-6, కె-7 మరియు కె-8 బోల్డ్, కదిరి అమరావతి, భీమ్ వంటి రకాలను ఎన్నుకొని తప్పనిసరిగా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసి, అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి టెబుకొనజోల్ 1 గ్రా. (లేదా) మాంకొజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసి, ఎకరాకు 70-80 కిలోల విత్తనాన్ని చదరపు మీటరుకు 44 మొక్కలు ఉండేలా చూసి విత్తుకోవాలి. • ప్రస్తుతం జిల్లా అంతట పొడి వాతావరణం నెలకొని వుండి రబీ వేరుశనగలో తామర పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. • వేరుశనగ పొలంలోను మరియు గట్లపైన కలుపు మొక్కలైన పార్థీనియం, లాంటేనా, జిల్లేడు, గడ్డి చామంతి మరియు ఇతర జాతి కలుపు మొక్కలను నివారించుకోవాలి. లేనిచో ఈ కలుపు మొక్కలు పురుగులు మరియు తెగుల్లకు ఆశ్రయమిచ్చి పంటను నష్టపరిచే అవకాశం వుంది. |
| వరి | • ప్రస్తుతం వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణకు 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 10 గ్రా. యూరియా/లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం పూత దశలో వున్న కందిలో మరుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుత వాతావరణంలో మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్లోరాంత్రనిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వు లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు 10 కిలోల తవుడు + 2 కిలోల బెల్లం మరియు 2 కిలోల నీరు కలిపి 24 గంటల పాటు పులియ బెట్టి ఆ మిశ్రమానికి 100 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి సాయంత్రం పూట సుడులు లేదా ముప్వులలో వేయాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | ప్రస్తుతం మిరప పంటలో పైముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |